క్లుప్తంగా

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి



ఎండిపోయిన వరిపొలాలను పరిశీలిస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం మండల పరిధిలోని వెలిదండ, కోనా యిగూడెం గ్రామాల్లో ఎండిపోయిన వరిపొ లాలను పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి యానాల సోమయ్య, అమ్మడి భిక్షమయ్య, వీరయ్య, బాషా, సైదులు, లక్ష్మయ్య, దుర్గయ్య, రైతులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌరహక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిష నర్ అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపా లిటీలోని 12వ వార్డులో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టాలను గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యం కాపాడబడుతుందన్నారు. కార్యక్రమంలో కౌ న్సిలర్ రణపంగ నాగయ్య తదితరులున్నారు.

ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు



సన్మానిస్తున్న సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో గురువారం ఫిబ్రవరి నెలలో జన్మదినం జరుపుకున్న పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు సామూహిక జన్మదిన వేడుకలను సంఘం ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో సంఘం నాయకులు సీతారామయ్య, వెంకటేశ్వరరావు, లక్ష్మీనర్సయ్య, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, విద్యాసాగర్, వరప్రసాద్ రావు, భ్రమరాంబ, నర్సయ్య, భిక్షం ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామం లో గురువారం శ్రీశ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామం లోని హనుమాన్ భక్తులు, మహిళలు హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు కీసర సంతోష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రేషన్‌డీలర్ల మండల కమిటీ ఎన్నిక

మునగాల : మండల కేంద్రంలో రేషన్‌డీలర్ల సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా గొల్లపూడి శ్రీనివాస్, అధ్యక్షురాలిగా కేశగాని రమాదేవి, ఉపాధ్యక్షు డిగా తాటికొండ సంజీవరెడ్డి, కోశాధికారిగా పాశం రామేశ్వరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్‌డీలర్లు మద్ది మల్లికార్జున్, లక్ష్మి, శ్రీదేవి, నాగినా, శాఖరాణి, చంద్రకళ, నాగమణి పాల్గొన్నారు.

బియ్యం పక్కదారి పట్టిస్తే రేషన్‌కార్డు తొలగిస్తాం

చిలుకూరు : గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు పక్కదారి పట్టిస్తే కార్డు తొలగిస్తామని తహసీల్దార్ ధ్రువ కుమార్, ఎస్‌ఐ సురభి రాంబాబు హెచ్చరించారు. గురు వారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో రేషన్‌డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. డీలర్లు తమ రేషన్ పరిధిలో లబ్ధిదారులు బియ్యం పంపిణీ చేసేటప్పుడు లబ్ధిదారులకు జాగ్రత్తలు తెలియజేయా లని సూచించారు. రేషన్ బియ్యంను అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులను హెచ్చరిం చాలని డీలర్లకు సూచించారు. సమావేశంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

కోదాడరూరల్: కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడడం తో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్‌రోడ్ వద్ద గురు వారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిమిర్యాలకు చెందిన కూలీలు మిరపకాయలు కోసేం దుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మం డల అనుమంచిపల్లికి ఆటోలో వెళ్తున్నారు. ఆటో గ్రామం నుంచి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి పైకి వెళ్తుండగా స్పీడ్‌బ్రేకర్ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న లాలమ్మ, మస్తానమ్మ, అచ్చమ్మకు తీవ్రగాయాలు కాగా మిగిలిన వారు క్షేమంగా బయటపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు చికిత్స నిమిత్తం కోదాడకు తరలించారు. కాగా ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలే దని కోదాడ రూరల్ పోలీసులు తెలిపారు.

అవినీతిలేని పాలనే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : అవినీతిలేని పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావ తిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిమిర్యాలలో ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు విడుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇక ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశామని వాటితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అదే విధంగా తమ్మరబండపా లెం ఉన్నత పాఠశాలలో బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, ఎంపీడీఓ రాంచందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, కొత్తా గుర్వయ్య, వెంకటాచారి, రఘుపతి, కలకొండ సౌజన్య, కొండ శైలజ, పూర్ణ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్‌చై ర్మన్‌గా ఎన్నికైన కోతి సంపత్‌రెడ్డి గురువారం పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయం లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరం అనిత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి వైస్‌చైర్మన్‌కు తినిపించి సన్మానించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు సావిత్రి, రజిత, బి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కౌన్సిలర్లు ఎమ్మెల్యే పద్మావతిని కలిసి సన్మానించారు.



కోదాడరూరల్ : చిమిర్యాలలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



హుజూర్‌నగర్ : మున్సిపల్ వైస్‌చైర్మన్ సంపత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

ఎమ్మెల్యే పద్మావతికి వినతి..

పట్టణంలోని ఉస్మానియా మస్జిద్‌లో ఉన్న సమస్య లను పరిష్కరించాలని కోరుతూ డీసీసీ మాజీ ఉపా ధ్యక్షుడు మన్సూర్ అలీ కోదాడ ఎమ్మెల్యే పద్మావ తికి వినతిపత్రం అందజేశారు. వక్ఫ్ బోర్డు నుంచి నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్క రించాలని కోరారు. కలిసిన వారిలో నాయకులు షేక్ బిక్కన్, రజాక్ బాబా, జలీల్, జానీమియా తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మునగాల : మోతె మండల కేంద్రం శివారులో బుధ వారం జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం రాత్రి ఎమ్మెల్యే ఎన్.పద్మావతి పరామర్శించి ఓదార్చి వారి చిత్రప టాలకు నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఇలా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ డం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాల ను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎలక నరేం దర్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కొలిశెట్టి బుచ్చిపా పయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, బచ్చు అశోక్, వేనేప ల్లి వీరబాబు, సుంకర పిచ్చయ్య, గన్నా రవి, సాం పంగు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైట్ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రజామోదం



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

మఠంపల్లి : మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలోని సర్వే నం.540లో సుల్తాన్‌పూర్‌తండా వద్ద ఎస్‌జీఎస్ వైట్ సిమెంట్ మిక్సింగ్ ప్లాంట్ పరిశ్రమ ఏర్పాటులో భాగంగా పర్యావరణ ప్రజాభి ప్రాయ సేకరణకు గురువారం ప్రజామోదం లభిం చింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ వెంకట్రావ్ అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం మాట్లాడుతూ.. మండలంలోని రఘునాథపాలెం ప్రాంతం నుంచి సున్నపురాయిని సేకరించి, అందులోకి ముడిసరుకు దుబాయి, మలే షియా, అరబ్ దేశాల నుంచి దిగుమతి చేసుకొని రోజుకు 200టన్నుల వైట్ సిమెంట్‌ను ఉత్పత్తి చేయ నున్నట్లు వెల్లడించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. పరిశ్రమ ఏర్పాటుకు సహకరిస్తా మని కాని స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించ డంతో పాటు యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న సర్వే నం 540భూసమస్యను పరిష్కరిం చాలని స్థానికులు కోరారు. దీంతో కలెక్టర్ వెంక ట్రావ్ మాట్లాడుతూ.. త్వరలో పెదవీడులో 540సర్వే నంబర్ భూసమస్యలపై గ్రామసభ ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఈఈ సురేష్‌బాబు, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు గజ్జె చరమందరాజు, రామకృష్ణారెడ్డి, పరిశ్రమ ఎండీ నారాయణ, జెడ్పీటీ సీ జగన్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజీనాయక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం



స్థలం పరిశీలన చేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరంలో పల్లె దవాఖానా ఏర్పాటుకు స్థలాన్ని తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. గ్రామాల్లో అత్యవసర సమయాల్లో వైద్యసేవలు అం దక చాలా మంది ప్రాణాలు పోతున్నాయన్నారు. పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయడంతో నిరుపే దలకు సకాలంలో వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి తుమ్మల శ్రీనివాస్, ఆర్ఐ షరీఫ్, కార్యదర్శి పద్మ, సర్వేయర్, పల్లె దవాఖానా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ హయాంలో దేశం సురక్షితం

● మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు



సంకల్పయాత్రలో మాట్లాడుతున్న రామచంద్రరావు

నేరేడుచర్ల : ప్రధాని మోదీ హయాంలోనే దేశం సుర క్షితమని అందుకు మరోసారి నరేంద్రమోదీ ప్రధాని కావాలని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సం కల్పయాత్ర గురువారం రాత్రి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, టీఆర్ ఎస్, ఎంఐఎం పార్టీలు ఏకమయ్యాయన్నారు. ఎన్ని ఏకమైనా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం బీజేపీదే నని అన్నారు. రాష్ట్రంలో మోసపూరిత మాటలు, అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చిందన్నారు. మో దీ పాలన ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకుంటున్నా యన్నారు. కార్యక్రమంలో విజయ సంకల్ప యాత్ర ఇన్‌చార్జ్‌లు హర్షవర్ధన్‌రెడ్డి, సాంబయ్య, మన్మధ్‌రెడ్డి, బొబ్బా భాగ్యరెడ్డి, పార్టీ హుజూర్‌నగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, పార్టీ పట్ట ణ, మం డల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, విజయ్, బాల వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, నాగయ్య తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోదాడఅర్బన్ : రాష్ట్రంలో వివిధ షెడ్యూల్ పరిశ్రమ ల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వే లు ఇవ్వాలని షెడ్యూల్ పరిశ్రమల జిల్లా కన్వీనర్ వట్టేపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం లో అల్యూమినియం పరిశ్రమలో పనిచేసే కార్మికుల సమావేశం నారదాసు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 73షెడ్యూల్ పరిశ్రమ ల్లో పనిచేస్తున్న సుమారు కోటి 20లక్షల మంది కార్మికులకు కనీస వేతనాల సవరణ చేసి అతి తక్కువ వేతనాన్ని నిర్ణయించిందన్నారు. సమావే శంలో సీఐటీయూ నాయకులు వెంకటనారాయణ, జె.బసవయ్య, ఎం.ముత్యాలు, రంగమ్మ, నాగ మణి, చెంచయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వట్టేపు సైదులు

జేఎల్, డీఎల్ ఉద్యోగాలకు పలువురి ఎంపిక



పుష్పలత చిలుకూరు



అనిల్‌కుమార్, గరిడేపల్లి



నాగలక్ష్మి, నడిగూడెం

చిలుకూరు : గురుకుల డిగ్రీ కళాశాల లెక్చరర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన మాదాసు పుష్ప లత ఎంపికైంది. ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు.

జూనియర్ లెక్చరర్‌గా శిరీష ఎంపిక

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన మేకల శిరీష గురుకుల ఫలితాల్లో ఒకేసారి మూడు ఉద్యోగాలను సాధించింది. జూనియర్ లెక్చరర్‌గా, డిగ్రీ లెక్చరర్‌గా, 1.2లో అర్హతను సాధించి జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైనట్లు ఆమె గురువారం వెల్లడించారు.

నడిగూడెం మండలంలో నలుగురికి..

నడిగూడెం : మండలంలో నలుగురు అభ్యర్థులు గురుకుల సంస్థ గురువారం ప్రకటించిన జూనియర్ కళాశాలల అధ్యాపకుల ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. రామాపురం గ్రామానికి చెందిన రాం బాబు, మంగమ్మ, నాగలక్ష్మి, కరివిరాలకు చెందిన గార్లపాటి రామిరెడ్డి ఎంపికయ్యారు.

మోతె : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గురు కుల జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మండలంలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గండు ఉపేందర్ జూనియర్ లెక్చరర్‌గా గురువారం ఎంపికయ్యాడు.

డిగ్రీ లెక్చరర్‌గా సమీరున్నీసా

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన ఎస్‌కే సమీరు న్నీసా గురువారం గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు

గరిడేపల్లి : మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కప్పల అనిల్‌కుమార్ గురువారం ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించాడు. ఇటీవల వెలువ డిన పీజీటీ ఫలితాల్లో తెలుగు సబ్జెక్టులో రాష్ట్రస్థాయి లో 5వ స్థానంలో అలాగే జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం సభ్యులు

కోదాడ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎంజీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలని గురువారం రాష్ట్ర నీటిపారుదల, పౌరస రఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైద రాబాద్‌లో జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యా జమాన్య సంఘం సభ్యులు కలిశారు. 10సంవత్స రాలుగా బీఆర్ఎస్ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెం ట్ సకాలంలో రాకపోవడంతో నిరుద్యోగులు నడు పుతున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటున్నాయని, సిబ్బందికి వేత నాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తా నని మంత్రి హామీ ఇచ్చినట్లు సభ్యులు గింజల రమ ణారెడ్డి, టి.శ్రీనివాసరెడ్డి, కుమార్ తెలిపారు.

గ్రామ కార్యదర్శిపై ఎంపీడీఓకు ఫిర్యాదు

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి గ్రామ కార్యద ర్శి రమేష్ తనను దుర్భాషలాడాడని గురువారం అదే గ్రామానికి చెందిన ఎక్కలూరి వెంకట్‌రెడ్డి ఎం పీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. కార్యదర్శి రమేష్ రెండేళ్లుగా జాబుకార్డు ఉన్న ప్రతిఒక్కరి నుంచి రెండు వారాల పాటు డబ్బులు వసూలు చేశారని, ప్రస్తుత పంచాయతీ కార్యాలయానికి చెం దిన ట్రాక్టర్ టైర్లు అమ్ముకున్న విషయంపై ప్రశ్ని స్తే దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మునగాల : సూర్యాపేట –ఖమ్మం జాతీయ రహ దారిపై బుధవారం జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద కుటుంబాలను ప్రభు త్వం ఆదుకోవాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అం జయ్య, పార్టీ అధ్యక్షుడు శ్రీను ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

లోక్‌అదాలత్ మార్చి 16కు వాయిదా

హుజూర్‌నగర్ : పట్టణంలో మార్చి 9న నిర్వహిం చాల్సిన జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను మార్చి 16కు వాయిదా వేస్తూ రాష్ట్ర న్యాయసేవాధికార సం స్థ మెంబర్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్య క్షుడు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు గురువారం తెలిపారు.

కొత్త రేషన్‌కార్డులు అందజేయాలి

గరిడేపల్లి : సంక్షేమ పథకాలు అందాలంటే తక్షణమే కొత్త రేషన్‌కార్డులు అందజేయాలని బహుజన స మాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు జిలకర రామ స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నడిగూడెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. గురువారం మం డల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో స్థానిక పల్లె దవాఖానా వైద్యాధికారి హర నాథ్, సూపర్‌వైజర్లు కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నకేశ్వాపురంలో ఉచిత వైద్యశిబిరం

నడిగూడెం : మండల పరిధిలోని చెన్నకేశ్వాపురంలో గురువారం సీఎస్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మేరుగు శ్రీనివాస్, సీఎస్‌సీ కోఆర్డినేటర్ మేకల నాగరాజు, సిబ్బంది షేక్.జావీద్, జొన్నలగడ్డ కార్తీక్, పెంటమ ల్ల సాయి, మేకల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని జామ్లాతండాలో ఉపా ధిహామీ నిధులు రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు గురువారం మండల ప్రజాప్ర తినిధులు, నాయకులు ప్రారంభించారు. కార్యక మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మం జీనాయక్, ఎంపీటీసీ ధరావత్ శౌరీనాయక్, నవీన్ నాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బారికేడ్లు అందజేత

నేరేడుచర్ల : పట్టణంలో పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత కొణతం సీతారాంరెడ్డి రూ.20వేల రెండు బారికేడ్లను స్థానిక ఎస్ఐ రవీం దర్‌నాయక్‌కు గురువారం అందజేశారు.

వెండి తొడుగు బహూకరణ

నేరేడుచర్ల : మండలంలోని సోమారం గ్రామపం చాయతీ పరిధిలో గల సోమప్ప సోమేశ్వరుడి ఆల యానికి రూ.80వేల విలువగల వెండి తొడుగును గురువారం బహూకరించారు. మిర్యాలగూడకు చెందిన కట్టా సోమిరెడ్డి–శాంతకుమారి దంపతు లు రూ.50వేలు, నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు–పావని దంపతులు రూ.30వేలతో స్వామివారికి వెండి తొడుగు, ఇత్తడి జ్యోతిర్లింగం తాపడాలను చేయించి ఆలయ కమిటీకి అందజే శారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, పెద్దవంగ ప్రవీణ్, లక్ష్మయ్య, సోములు, సైదులు పాల్గొన్నారు.